# క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా వ్యవహరించాలి
- సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి
- ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బీ గోపి
- సీపీ సుబ్బారాయుడుతో కలిసి మొగ్దుంపూర్ చెక్‌పోస్టు పరిశీలన



కరీంనగర్ రూరల్: మొగ్దుంపూర్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న కలెక్టర్ గోపి, సీపీ సుబ్బారాయుడు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 12: చెక్‌పోస్టుల్లో పటిష్టంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. గోపి సూచించారు. గురువారం మొగ్దుంపూర్ చెక్ పోస్టును సీపీ సుబ్బారాయుడుతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. అనుమతులు లేకుండా నగదు, వస్తువులు ప్రవేశించకుండా చూడాలన్నారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి, వాహనాలను తనిఖీ చేశారు.

**ప్రకటనలను నిశితంగా పరిశీలించాలి**

కలెక్టరేట్, అక్టోబర్ 12 : ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు రాజకీయ పార్టీలు ప్రసార మాధ్యమాల్లో చేసే ప్రకటనలు నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి సూచించారు. సాధారణ ఎన్నికల్లో పాల్గొనే రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళిని పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కేంద్రం, మీడియా సెంటర్‌ను గురువారం అదనపు కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని 4 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగబోయే ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించేందుకు వివిధ విభాగాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు నిరంతరం వివిధ వార్తా పత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసార మాధ్యమాల్లో వచ్చే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలు తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలకు సంబంధించిన నివేదికలు రూపొందించి ఎన్నికల అధికారులకు పంపాలని ఆదేశించారు. ప్రసార మాధ్యమాల్లో ప్రకటనలకు సంబంధించి ఎంసీఎంసీ అనుమతి పొందాలన్నారు.

**ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ తనిఖీ**

ఎన్నికల వ్యయం, ప్రచార అనుమతులు, ఇతరత్రా అవసరాల కోసం కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గోపి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పర్యవేక్షణ బృందాలు అప్రమత్తంగా ఉండి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సి–విజిల్ పోర్టల్, రిజిస్టర్లు పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీ సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, సీపీవో కొమురయ్య, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, సమాచారశాఖ ఇంజినీర్ సీహెచ్ కొండయ్య, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డీవైవో వెంకటరాంబాబు, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకుడు కలీం, జిల్లా వ్యవసాయాధికారి వాసిరెడ్డి శ్రీధర్, డీఐవో శివరాములు, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీ విజయ్‌కుమార్, రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్, ఎస్ఐ, పోలీసులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట దేవాలయాన్ని మరో యాదాద్రిగా మారుస్తా

- ఆశీర్వదించి.. అవకాశం ఇవ్వండి
- ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం



కనగర్తిలో మాట్లాడుతున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట, అక్టోబర్ 12: ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయాన్ని మరో యాదాద్రిగా మారుస్తానని మండలి విప్ పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. శ్రీరాంలపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, వాగొడ్డురామన్నపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్‌ను గెలిపించినా, రెండు సార్లు మంత్రి పదవి ఇచ్చినా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్కసారి తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని తెలిపారు. అనంతరం కనగర్తిలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పావనీవెంకటేశ్, సర్పంచులు మొగిలి, రజితావాసుదేవరెడ్డి, పుట్ట రాజు, ఎంపీటీసీ రమ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉప్పుల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ వీరస్వామి, మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి, ఉప సర్పంచులు మహేందర్, రవికుమార్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ఎమ్మెల్యేగా రసమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు



చెంజర్లలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 12: తెలంగాణ సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు పిలుపునిచ్చారు. గురువారం మానకొండూర్ మండలం చెంజర్లలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామ ఇన్‌చార్జిలు దేవ సతీశ్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డి రేణుక–గణేశ్, సీనియర్ నాయకుడు పడాల శంకరయ్య, నాయకులు ఎండీ గౌస్, రహ్మత్ అలీ, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలకు అల్ఫోర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 12 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన బీకామ్ (సీఏ) డిగ్రీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని కనక్ ముందడా ఢిల్లీ పార్లమెంట్ శీతాకాల సమావేశాలను వీక్షించేందుకు ఆహ్వానాన్ని అందుకున్నట్లు కళాశాల కరెస్పాండెంట్ రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ఇటీవల మంత్రవాహిని స్వచ్ఛంద సంస్థ, ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్‌కు 185 మంది హాజరుకాగా కళాశాల విద్యార్థిని కనక్ ముందడాను ఫిబ్రవరి, 2024లో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ఆహ్వానించారన్నారు. ఇక్కడ విజయలక్ష్మి, గోలి శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**టెండర్ ప్రకటన**

అల్ఫోర్స్ ఈ–టెక్నో స్కూల్, కొత్తపల్లి తేది: 14-10-2023 నుండి 23-10-2023 NCC క్యాంపులో గ్రోసరీ బియ్యం, పప్పు, మసాలా దినుసులు, కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్ సప్లయి చేయుటకు టెండర్లు కోరడమైనది. ఆసక్తి గలవారు తమ కోటెషన్లు C.O. 9T Battalion బెటాలియన్ పేరిట 13-10-2023 సాయంత్రం 3 గం||ల వరకు ఇవ్వవలసిందిగా కోరడమైనది. చిరునామా: NCC ఆఫీస్, డీమార్ట్ రోడ్, కరీంనగర్.

సెల్: 94604 21044

**PUBLIC NOTICE**

All the General Public are hereby put to notice that 1.Chintapalli Venu 2.Chintapalli Soumya 3.Chintapalli Venkateshwar Rao & 4. Veeravelli Sateesh Rao have jointly purchased the Lands in Sy No.112D1 admeasuring land Ac.0-081/2 gts, Sy No.108A admeasuring land Ac.0-02$^{1/2}$ gts, Sy No.107B admeasuring land Ac.0-07$^{1/2}$ gts, Sy No.105-109-113/B1 admeasuring land Ac.0-08$^{1/2}$ gts, Sy No.105-109-113/A1 admeasuring land Ac.0-08$^{1/2}$ gts, Sy No.112 D2 admeasuring land Ac.0-08$^{1/2}$ gts, Sy No.108B admeasuring land Ac.0-02$^{1/2}$ gts, Sy No.107C admeasuring land Ac.0-07$^{1/2}$ gts, Sy No.105-109-113/B2 admeasuring land Ac.0-081/2 gts, Sy No.105-109-113/A2 admeasuring land Ac.0-08$^{1/2}$ gts, Sy No.114 admeasuring land Ac.0-03 gts, Total admeasuring land Ac.1-34 gts situated at Asifnagar Village, Kothapalli Mandal, Karimnagar District vide Document No.3330 of 2017 registered on the file of SRO Karimnagar Ma ndal and District. Whereas my client namely Beer avalli @ Chinthapalli Deepthi is wife of the Chintapalli Venkateshwar Rao and sister in law of Chintapalli Venu and at the time of purchasing of the said lands my client has also invested huge amounts but with dishonest intention the said lands registered on their name for which there are family disputes arosed between them and by concealing the disputes and to evade my client's legal right, interest and share and also her son's share over the said land and the above said owners of the land are trying to alienate the above said lands with malafide and dishonest intention behind the back of my client.My client is steps to initiate the legal proceedings against them. Hence, the General Public are hereby put to notice not to deal with the above said lands and other properties covered under the above mentioned sale Deed with the above said persons or other person/s in any manner as the said lands are in dispute between the family Members. In-spite of this Notice, if any person(s) enter into any contract or agreement or deal with the above said persons in any manner, they shall be doing so at their own costs and risks and the same will not be binding on my client.

Place: Hyderabad
Date: 29-09-2023

**Sd/- B. ARJUN RAO,** Advocate
Off: 1-9-295/27/6/A,Achutha Reddy Lane,Vidyanagar, Hyderabad-44

**PUBLIC NOTICE**

All the General Public are hereby put to notice that 1.Chintapalli Venu 2.Manda Pradeep Reddy 3.Chintapalli Venkateshwar Rao & 4. Veeravelli Sateesh Rao have jointly purchased the lands in Sy No. 242/C/A admeasuring land Ac.0-02 gts, Sy No. 249/D admeasuring land Ac.0-0950 gts, Sy No. 252/a/A admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/B/A admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/C/A admeasuring land Ac.0-01 gts, Sy No. 242/C/C admeasuring land Ac.0-02 gts, Sy No. 249/C admeasuring land Ac.0-0950 gts, Sy No. 252/a/A admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/B/C admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/C/C admeasuring land Ac.0-01 gts, Sy No. 242/C/D admeasuring land Ac.0-02 gts, Sy No. 249/D admeasuring land Ac.0 0950 gts, Sy No. 252/a/D admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/B/D admeasuring land Ac.0-0475 gts, Sy No. 242/C/D admeasuring land Ac.0-01 gts, Sy No. 242/C/B admeasuring land Ac.0-02 gts, Sy No. 242/B admeasuring land Ac.0-0950 gts, Sy No. 252/a/B admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/B/B admeasuring land Ac.0-0475 gts, Sy No. 252/C/B admeasuring land Ac.0-01 gts, admeasuring Total land Ac.2-08 gts, situated at Baddipalle Village, Kothapalli Mandal, Karimnagar District vide Document No.5172 of 2019 registered on the file of SRO Gangadhara Mandal, Karimnagar District. Whereas my client namely Beeravalli @ Chintapalli Deepthi is wife of the Chintapalli Venkateshwar Rao and sister in law of Chintapalli Venu and at the time of purchasing of the said lands my client has also invested huge amounts but with dishonest intention the said lands registered on their name for which there are family disputes arosed between them and by concealing the disputes and to evade my client's legal right, interest and share and also her son's share over the said land and the above said owners of the land are trying to alienate the above said lands with malafide and dishonest intention behind the back of my client. My client is steps to initiate the legal proceedings against them. Hence, the General Public are hereby put to notice not to deal with the above said lands and other properties covered under the above mentioned sale Deed with the above said persons or other person/s in any manner as the said lands are in dispute between the family Members. In-spite of this Notice, if any person(s) enter into any contract or agreement or deal with the above said persons in any manner, they shall be doing so at their own costs and risks and the same will not be binding on my client.

Place: Hyderabad
Date: 29-09-2023

**Sd/- B. ARJUN RAO,** Advocate
Off: 1-9-295/27/6/A,Achutha Reddy Lane,Vidyanagar, Hyderabad-44

**PUBLIC NOTICE**

All the General Public are hereby informed that my client namely Beeravalli @ Chintapalli Deepthi W/o. Chintapalli Venkateshwar Rao is claiming as Owner of the schedule of property i.e., Schedule A, B, C, D which are clearly described infra which are joint owner of all that the part and parcel of land admeasuring Ac 0-13.5 Guntas in Sy No.34b/A/2, Ac 0-20 Guntas in Sy No.33/E/1; land admeasuring Ac 0-12.5 Guntas in Sy No.33/G/1, Land admeasuring Ac 0-12.5 Guntas in Sy No.33/H/1 Situated at Chinthakunta Village, Kothapalli Mandal, Karim Nagar District vide registered sale Deeds No.6005 of 2020 dated:14.08.2020, 93 of 2021 dated:08.02.2021, 561 of 2021 dated:07.07.2021 & 562 of 2021 dated:07.07.2021 registered on the file of Tahsildar & Joint Sub-registrar Kothapali, Karimnagar. For which my client had filed a Declaration and recovery of possession and other reliefs vide Suit being O.S No.73 of 2023 on the file of Senior Civil Judge at Karimnagar against 1.Chintapalli Venu, 2. Chintapalli Soumya 3. Thakkallapally Ravinder Rao and the Suit is pending adjudication. Since the said suit is already sub-judice before the competent court for adjudication, the above said persons from Sl.No. 1 to 3 with malafide and dishonest intention are trying to alienate to third parties behind the back of my client.

Hence, the General Public are hereby put to notice not to deal with the above said lands and other properties covered under the above said Suit with the above said person or other person/s covered under Suit and others in any manner as the said lands are subjudice before the said Court. In-spite of this Notice, if any person(s) enter into any contract or agreement or deal with the above said persons in any manner, they shall be doing so at their own costs and risks and the same will not be binding on my client.

**SCHEDULE OF PROPERTY(S)**

**SCHEDULE-A**

That, the part and parcel of the agriculture land admeasuring Ac 0-13.5 Gts out of Ac 0-27 Gts in Sy.No. 34b/A/2 situated at Chinthakunta Village, Kothapalli Mandal, Karim Nagar District. **North :** Agriculture land of Nalla Lasmaiah, **South :** Land of the vendee, Agriculture land of Gaddi Kanakaiah & 30 feet wide Road **East :** Agriculture land of B.Badraiah, **West :** Agriculture land of kanakaiah & others

**SCHEDULE-B**

That, the part and parcel of the agriculture land admeasuring Ac 0-20 Guntas in Sy.No. 33/E situated at Chinthakunta Village, Kothapalli Mandal, Karim Nagar District. **North :** Agriculture land of Javvagi Nagendra, **South :** Agriculture land of Peddagolla Lingaiah, **East :** Agriculture land of Kurra Rajaiah & Yellaiah, **West :** Agriculture land of Chintapalli Venu & Gaddi Kanakaiah

**SCHEDULE-C**

That, the part and parcel of the agriculture land admeasuring Ac 0-12.5 Guntas in Sy.No. 33/G situated at Chinthakunta Village, Kothapalli Mandal, Karim Nagar District. **North :** land of Javvagi Nagendram **South :** land of Jittaveni Mallaiah & Jittaveni Ramesh, **East :** land of Guligapu Badraiah & Vanaparthi Mallaiah, **West :** land of Chintapalli Venu

**SCHEDULE-D**

That, the part and parcel of the agriculture land admeasuring Ac 0-12.5 Guntas in Sy.No. 33/H situated at Chinthakunta Village, Kothapalli Mandal, Karim Nagar District. **North :** land of Javvagi Nagendram, **South :** land of Jittaveni Mallaiah & Jittaveni Ramesh, **East :** land of Guligapu Badraiah & Vanaparthi Mallaiah, **West :** land of Chintapalli Venu

Place: Hyderabad
Date: 26-09-2023

**Sd/- B. ARJUN RAO,** Advocate
Off: 1-9-295/27/6/A,Achutha Reddy Lane,Vidyanagar, Hyderabad-44